



"కొత్త కాపురం"లో... ★ దేవుడు చేసిన పెళ్ళిలో...

## రాము - సోము

యస్. పి. ఫిలిమ్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న చిత్రానికి ఈ పేరు యిడినట్టు కథకుడు బి. వి. ప్రసాద్ చెప్పారు. ఈ చిత్రానికి దర్శకుడు కూడా ఆయనే.

రాముగా రంగనాథ్, సోముగా గిరిబాబు నటిస్తున్న ఈ చిత్రం షూటింగు మదరాసులోని ఒక పెద్ద భవంతిలో ఆరంభమైంది. డాక్టర్. బి.ఎన్. రెడ్డి స్విచ్ ఆన్‌చెయ్య, పి. పుల్లయ్య క్లాప్ కొట్టారు. ఈ చిత్రానికి గోపీ మాటలను, పూర్ణ చంద్రరావు సంగీతాన్ని, కుదరవల్లి కళను, పి.ఎస్. ప్రకాష్ ఛాయను, వేలాయుధం కూర్పును చేపట్టారు.


స్టుడియో ప్రమేయం లేకుండా తయారవుతున్న ఈ చిత్రాన్ని వై. సుబ్బారావు, కె. వి. పి. చవుదరి నిర్మిస్తున్నారు.

"నీడలేని ఆడది" చిత్రం ద్వారా పరిశ్రమలో, ప్రజలలో పలుకుబడిని సంపాదించిన ప్రభకు ఇందులో లభించిన పాత్ర కూడా ప్రజలకు దగ్గరయ్యేదిగా వున్నది. సహాయ పాత్రలను రేలంగి, కె. వి. చలం, రమాప్రభ, సుకుమారి పోషిస్తున్నారు.

రెండు మాసాలలో "రాము–సోము" చిత్రాన్ని పూర్తిచేసి ప్రజలముందు వుంచడానికి నిర్మాతలు ప్లాను చేశారు.

## డాక్టర్ శ్రీదేవిగా కృష్ణ!

రంగనాయకమ్మ రచించిన "బలిపీఠం" నవల



# మమత

చెరుకుమిల్లి భాస్కరరావు

మెట్లమీద చప్పుడైతే తలెత్తి చూసింది కనకదుర్గ. ఎవ్వరూ కనపడలేదు. ముప్పై ఎనిమిది మెట్లూ ఎక్కి మూడో అంతస్తు వరకూ వచ్చిన వ్యక్తి లోపలకు రాకుండా వుంటారా? అందులోనూ చురచురలాడే ఎండ. వచ్చిన వ్యక్తి ఎవరో లోపలికి ఎలాగూ వస్తారని తిరిగి రొట్టెల పీటను ముందుకు లాక్కుంది. కలిపిన పిండిని వుండలుచేసి అప్పుడే పక్కన పెట్టింది. ఇంతట్లో చప్పుడైంది, మెట్లదగ్గర. కాని ఎంతసేపటికీ ఎవ్వరూ లోపలికి రాకపోవడం ఆమెకు ఆశ్చర్యాన్నే కలిగించింది.

కుర్రాడు రెండు చేతులతోనూ పుల్లల్ని జరుపుతూ పేము కుర్చీని అల్లుకుపోతున్నాడు. పట్టుమంటే పదేళ్లుకూడా లేవు. కాని, చక్కని పనితనం. చిన్నకుర్రాడు. చూడముచ్చటగా వున్నాడు. అందమైన ముఖం. కాని, ఆ ముఖంలోనే ఒక విధమైన దైన్యం, నైరాశ్యం. అభమూ, శుభమూ ఎరుగని ఆ పసివాడి ముఖంలో భావాల్ని చదువుతూనే కనకదుర్గ రొట్టెలు చేయసాగింది.

"అమ్మగారూ!"

"ఏం బాబూ!" చేతిలోని రొట్టెను పెనం మీద వేస్తూ అడిగింది కనకదుర్గ.

"మంచినీళ్లు తాగివస్తానండి. తాగేసి వచ్చి మళ్లీ అల్లేస్తానండి. ఇప్పుడే వచ్చేస్తానండి."

బతిమాలుకుంటున్నట్టుంది, ఆ కుర్రాడి స్వరం. జయపురంలో తాతగారింట్లో వుండి చదువుకుంటున్న తన కొడుకు కళ్లముందు మెదిలాడు ఒక్కసారి. వాడికీ సుమారు పదేళ్లుంటాయి. ఎలావున్నాడో ఏమో! కనకదుర్గ కళ్లల్లో నీళ్లు సుళ్లు తిరిగాయి. చీరకొంగుతో ఒక్కసారి కళ్లను ఒత్తుకుంది.

"లేదండమ్మగారూ! వెళ్లనండి. పని పూర్తి చేసిన తర్వాతనే ఏకంగా వెళ్లిపోతాన్లెండి."

బడిపంతులు ముందు హోం వర్కు చేయని కుర్రాడు సంజాయిషీ చెప్పుకుంటున్నట్టుగా అనిపించింది. ఆమె దండిస్తుందని ఆ కుర్రాడు భయపడుతున్నట్టు గ్రహించింది.

"మంచినీళ్లు కావాలా?"

"అక్కర్లేదండి. దాహం వేయటం లేదండి."

"మరి, ఇప్పుడేకదట్రా, వెళ్లి తాగివస్తానన్నావు?"

"అప్పుడైతే వేసిందండి. ఇప్పుడు పోయిందండి."

ఆ కుర్రాడిలోని అమాయకత్వం ఆమెలోని మనిషిని కదిలించింది. చేతిలో అట్లకాడతో చటుక్కున లేచింది, కనకదుర్గ.

"లేదండమ్మగారూ! వెళ్లనండి. నన్నేం చేయకండి."

ఆ కుర్రాడిలో భయంతోపాటు పెల్లుబుకుతున్న ఏడుపుకు కారణం కనకదుర్గ ఊహకందలేదు. చటుక్కున చేతిలోని అట్లకాడ కింద పారేసింది. గబగబా గది మూలకు వెళ్లి, నీళ్లకూజా, స్టీలు గ్లాసు తీసుకువచ్చింది. కాని, స్టీలు గ్లాసుతో ఆ కుర్రాడికి నీళ్లివ్వడానికి ఆమెలోని అహం అడ్డువచ్చింది. బయట గూట్లో వున్న ప్లాస్టిక్ గ్లాసు తెచ్చి కడిగి, నీళ్లుపోసి ఆ కుర్రాడికి అందించింది. నీళ్లు చల్లగా వున్నాయేమో, వాడు వరసగా నాలుగు గ్లాసులు తాగేశాడు.

పాపం, చిన్న వయసు. గంటన్నరనుంచి ఎండలో కూర్చుని కుర్చీ అల్లుతున్నాడు. కాని, తనకు ఆ విషయమే అంతవరకూ స్ఫురించలేదు. తన పొరపాటుకు ఎంతగానో నొచ్చుకుంది కనకదుర్గ. వాడు అల్లుతున్న కుర్చీని తెచ్చి, తన గదిలో నీడలో పెట్టింది.

"అల్లేస్తానండి అమ్మగారూ! యిలా యివ్వండి త్వరగానే పూర్తి చేసేస్తానండి."

ఆ కుర్రాడు కుర్చీని తీసుకోబోయాడు.

"వెర్రి నాగన్నా! ఎండగా లేదట్రా అక్కడ? చూడు, చెమటలు ఎలా పోస్తున్నాయో! ఇలా వచ్చి నీడలో కూర్చుని అల్లుదు గానిలే"

కుర్రాడు మరి మాట్లాడకుండా నీడలోకి వచ్చి కుర్చీ అల్లిక మొదలెట్టాడు.

"ఇప్పుడు చెప్పరా! ఇందాకా ఎందుకలా, భయం భయంగా ఏడ్చినంత పని చేశావు."

"ఊరికేనండి."

"ఊరికే ఎవరైనా ఏడుస్తార్రా?"

"మిమ్మల్ని చూస్తే నాకు భయం వేసిందండి, వాత పెడతారేమో నని."

"నేను నీ కళ్ల కంత భయంకరంగా ఉన్నానా?"

"లేదండి. కాని మిమ్మల్ని చూస్తుంటే మా అమ్మ జ్ఞాపకానికి వచ్చిందండి."

అలాంటి దేదో జరిగే ఉంటుం దనుకుంది కనకదుర్గ. అందుకే రెట్టించింది, "అసలేం జరిగిందో చెప్పు?" అని.

రంగుల చిత్రంగా రూపం అందుకుంటుందికదూ ! ఈ చిత్రంలో నాయకుడు భాస్కరరావుగా శోభన్, నాయిక అరుణగా శారద నటిస్తున్న వార్తను పాఠకులకు తెలిపియున్నాను.

ఈ చిత్రంలో డాక్టర్. శ్రీదేవిగా కృష్ణ కుమారి, డాక్టర్ రాధాపతిగా సత్యనారాయణ. జగదంబగా హేమలత, సీతమ్మగా నిర్మల, జేమ్స్‌గా రాజబాబు, అమలగా రోజారమణి ఎన్నికయ్యారు.

వై. సునీల్‌చవుదరి నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే సంక్రాంతినాడు ప్రజలను దర్శించడానికి ప్రయత్నిస్తుంది. ఈ చిత్రానికి చక్రవర్తి సంగీతాన్ని, రామ్‌చవుదరి ఛాయాగ్రహణాన్ని చేపటారు.

విశాఖపట్నం, విజయవాడ రేడియో కేంద్రాల నుండి ఈ చిత్రం తాలూకు రెండు పాటలు ప్రసారమయ్యాయి "కుశలమా" పాట శ్రోతలకు నచ్చినట్టు వార్తలొచ్చాయి

**శోభన్‌తో చిత్రాలు !**

ప్రతి సంవత్సరం శోభన్‌బాబుతో ఒక రంగుల చిత్రాన్ని నిర్మించడానికి నిశ్చయించినట్టు రవి శంకర్ ఆర్ట్స్ పిక్చర్స్ అధినేత వై. సునీల్‌చవుదరి చెప్పారు.

"బలిపీఠం" నవలను అనేకసార్లు చదివిన వాళ్లు నాయికా నాయకుల ఎన్నిక సమంజసంగా వున్నట్టు నిర్మాతకు ఉత్తరాలు రాస్తున్నారట.

**నృత్య కళ్యాణి**

కూచిపూడి నృత్య అభినయంలో నిష్ణాత అని

"నోము"లో... ★ "దీక్ష"లో...





"ఆ వేళ రాత్రి మా అయ్య బాగా తాగి వచ్చాడండి. మా అమ్మని చితకబాదేడు. అందుకని మా అమ్మ అన్నం వండకుండా ఏడుస్తూ కూర్చుంది. నాకేమో భయం వేసింది. అందుకని బయటికి వెళ్లిపోయాను. బాగా ఆకలిగా ఉంటే, ఒక హోటలు ముందు నిలబడ్డాను. అక్కడ, వాళ్లు తిని పారేసిన ఆకులు కనబడ్డాయి. వాటిలోంచి కొంత అన్నాన్ని కూరనూ ఏరుకుని ఇంటికి తెచ్చుకున్నాను. అరుగు మీద కూర్చుని తింటూంటే అమ్మ చూసింది. గబగబా వచ్చి, నా చేతిలోని ఆకును లాగిపారేసింది. 'ఉంటే తినాలి, లేకపోతే మానాలి, కాని, ఎంగిలి కూడు ఏరుకు తెచ్చుకుని తింటావా' అని నన్ను నాలుగు వాయించింది. కోపం పట్టలేక, గరిటె కాలేసి తెచ్చి, నా వంటి మీద వాత పెట్టిందండి. చూడండమ్మగారూ."

పొట్టి నిక్కరు పైకి లాగి, తొడలో వాళ్లమ్మ పెట్టిన వాతను చూపించాడు ఆ కుర్రాడు.

కనకదుర్గ హృదయం ద్రవించింది.

"అమ్మో, ఎంత వాతో!" అంది తనకు తెలియకుండానే.

"మీ అమ్మేం చేస్తుందిరా ?" -

"పగలంతా రాళ్లు కొడుతుందండి. రాత్రి అయ్యేసరికి మా అయ్య చేతిలో దెబ్బలు తింటుందండి."

"మరి, మీ అయ్య ?"

"ఎప్పుడూ తాగుతూంటాడండి. మా అయ్యకి మతిమరుపు ఎక్కువ. పనేవ రిస్తారు చెప్పండి ? ఒకసారి, సారా సీసా అనుకుని, సీసాడు కిరసనాయిలూ తాగేశాడండి. రుచి బాగా లేదని, ఆ సీసాను కూడా నేలకేసి కొట్టేశాడండి."

"మరి, మీ ఇల్లు గడవడం ఎలాగ ?"

"రాళ్లు కొట్టి మా అమ్మ డబ్బులు తెస్తుంది. ఇలాగే, కుర్చీలూ, బుట్టలూ నేసి నేను కొంత తెస్తానండి. దాంతోనే మా అమ్మ ఇల్లు గడుపుతుందండి."

"మరి, మీ అయ్యకు తాగుడుకు డబ్బెక్కడిది ?"

"మా అమ్మను తన్ని లాక్కుపోతూంటాడండి. అందుకే మా అమ్మ డబ్బుల్ని ఎప్పుడూ పాతరలో దాస్తూ ఉంటుందండి. మా అయ్య పట్టుకుపోగా మిగిలిన డబ్బులు ఏమైనా ఉంటే వంట వండుతుందండి. లేకపోతే కుళాయి కింద నీళ్లు తాగి పడుకుంటామండి."

"నీకు ఆక లెయ్యదూ ?"

"వేస్తుందనుకోండి, కాని అలవాటైపోయిందండి. ఒకోసారి కుళాయిలు లేకపోతే మాకు ఆ నీళ్లు కూడా దొరకవండి. అందరికీ మా మీద కసి. అందుకనే కుళాయిల వాళ్లుకూడా త్వరగా కట్టేస్తారు."

"ఇవ్వాళ పొద్దున్న ఏం తిని వచ్చావు ?"

"ఇంట్లో ఏమీ లేదండి. అందుకని అలాగే వచ్చేశాను. మీరు మంచినీళ్లిచ్చారుగా ? ఇంక ఆకలేయదండి."

"పోనీ, నేను పెడతాను తింటావా ?" రొట్టెల పెనం కుంపటి మీదనుంచి దింపుతూ అడిగింది కనకదుర్గ.

"వద్దండి. మా అమ్మకు తెలిస్తే చంపేస్తుంది."

అవును. అమ్మ పెట్టాపెట్టదు, అడుక్కు తినానివ్వదు. కొందరి బతుకులే అంత. రొట్టెలు చేసిందన్న మాటేగాని, తినడానికి మనసు పుట్టలేదు కనకదుర్గకి. చేసిన రొట్టెలన్నీ స్టీలు పళ్లెంలో సగం ఇటు, సగం అటుగాను సర్దింది. మధ్యలో కూర వేసింది.

"తిందాం రా" పిలిచింది ఆ కుర్రాణ్ణి.

నిజానికి ఆ కుర్రాడికి రొట్టెల్ని చూస్తూంటే నోరూరినా, అడుగు ముందుకు వెయ్యలేదు. తనే ఆ కుర్రాణ్ణి భుజం మీద చెయ్యి వేసి తీసుకు వచ్చి, దగ్గర కూర్చోపెట్టుకుంది. ఒక రొట్టెను తుంపి, కూర అద్ది, వాడి నోటికి అందించింది. భయపడుతూనే వాడు దాన్ని తిన్నాడు. ఆ తర్వాత ఇద్దరూ కలిసి పళ్లెంలో ఉన్న రొట్టెల్ని పూర్తి చేసేశారు.

ఆ క్షణంలో దుర్గకు ఆ కుర్రాడు పరాయివాడన్న భావనే రాలేదు. ఇంతకు ముందు స్టీలు గ్లాసుతో నీళ్లివ్వడానికి వెనుకాడిన కనకదుర్గ ఇప్పుడు తన సరసన కూర్చోబెట్టుకుని తన కంచంలోనే తినిపించింది. ఆ కుర్రాడిలో నిజంగా తన కొడుకును చూసుకుంది. కనకదుర్గలోని మాతృత్వం తనకు తెలియకుండానే బయటపడింది.

ఆ కుర్రాడు మాత్రం తన పని పూర్తి చేసుకుని, కూలి తీసుకు వెళ్లిపోయాడు, తిరిగి ముఖం చూపించకుండా.